రాములు కుటుంబానికి ఆల పరామర్శ

రాములు పార్థివదే హానికిని వాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యేఆ లవెం కటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, ఏప్రిల్ 19: పట్టణంలోని అమిస్తాపూర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాములు అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మృతుని ఇంటికి వచ్చి రాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుమార్తె, కుమారుడి వివరాలు అడిగి తెలుసుకొని రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ పూలమాల వేసి రూ.5 వేలు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బాలస్వామి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, నాయకులు సత్యనారాయణగౌడ్, గోప్లాపూర్ సత్యనారాయణ, సాయిలు, అశోక్‌గౌడ్, సత్యం, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

ఊట్కూర్, ఏప్రిల్ 19 : మండలంలోని మల్లేపల్లి మాజీ సర్పంచ్ నర్సింగప్ప(72) శుక్రవారం మృతిచెందాడు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, బీఆర్ఎస్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి, నాయకులు సూర్యప్రకాశ్‌రెడ్డి, తాయప్ప తదితరులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పార్లమెంట్‌కు‘ సన్నాహకం’

- నేటి నుంచి మండలాల వారీగా సమావేశాలు
- ప్రచారానికి సిద్ధమైన బీఆర్ఎస్ కార్యకర్తలు

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 19 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలాల వారీగా ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహించనున్నది. ఇందులో భాగంగా మొదటగా నియోజకవర్గంలోని బాలానగర్, రాజాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం రాజాపూర్‌లోని జేకే ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నారు. అలాగే ఈనెల 22వ తేదీన జడ్చర్లలోని చంద్రాగార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జడ్చర్ల మండల కార్యకర్తల సమావేశం నిర్వహిస్తారు. 23న మిడ్జిల్, ఊర్కొండ మండలాలకు చెందిన కార్యకర్తలతో మిడ్జిల్‌లోని ఎంపీఎస్ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలాల వారీగా నిర్వహించనున్న సమావేశాలకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే లు, ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. ఇప్పటికే నవాబ్‌పేట మండలంలో జరిగిన ఎంపీ సన్నాహక సమావేశం విజయవంతం కావడంతో మిగతా మండలాల్లోనూ ఎంపీ సన్నాహక సమావేశాలను నిర్వహించి పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని కల్పించేందుకు సమయత్తమయ్యారు. బీఆర్ఎస్ కార్యకర్తల ఎంపీ సన్నాహక సమావేశాలను విజయవంతం చేసేందుకు ఆ పార్టీ శ్రేణులు అన్ని విధాలా ఏర్పాట్లు చేశారు. మరోసారి మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం గులాబీ పార్టీకే దక్కేలా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమయ్యారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, ఏప్రిల్ 19 : ఉమ్మడి బాల్‌నగర్, రాజాపూర్ మండలాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహిస్తునట్లు పార్టీ అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఎంపీ హాజరుకానున్నారని తెలిపారు.

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Tammali Bhagya Rani D/o Anjaneyulu, W/o Balraju, Age 33 years, Occ: Business, R/o H.No.1-36, Mukthipad Village, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower/Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Old Dilapidated house converted into open plot bearing H.No.1-42 (old), 1-34 (new), admeasuring 428 Sq.Yrds., situated at Mukthipad Village Shivara, Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** House of Edgi Bheemaiah, **West:** Road, **North:** Road & House of Kavali Masanna, **South:** Road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Lal Ahmed S/o Kuthuouddin, age 38 years, Occ: Business, R/o H.No.4-36, Bhuneed Village, Maddur Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower**, Smt. Annapurna D/o Laxma Reddy, W/o Lal Ahmed, age 34 years, Occ: Housewife, R/o H.No.4-36, Bhuneed Village, Maddur Mandal, Narayanpet Dist., **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ ఆస్తి తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Part of unnumbered residential plot admeasuring 257 Sq. Yrds., out of Sy.No.8, situated at Marikal Village Shivara of Marikal Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Vendors plot, **West:** Vendors plot, **North:** Plot of Shashikanth, **South:** 18ft wide road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Smt. Thirupathi Mallamma W/o Thirupathi Chinna Narsimulu, age 37 years, Occ: Business, R/o H.No.23-90, Nandini Nagar, Makthal town & Mandal, Narayanpet Dist. **Applicant/ Borrower/Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తి తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot No.169 admeasuring 150 Sq.Yrds., out of Sy.No.80/A, situated at Srinivasa Colony-II, Makthal Village Shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot No.185, **West:** 30Ft. wide road, **North:** 16 Ft. wide road, **South:** Plot No.170.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kurmi Reddy S/o Prathap Reddy, age 34 years, Occ: Business, R/o H.No.4-14, Anthwar, Kollampalle Village, Narayanpet Dist., **Applicant/ Borrower**, Kalavathi D/o Shivaiah W/o Prathap Reddy, age 59 years, Occ: Business, R/o H.No.4-14, Kollampalle Village, Narayanpet Dist., **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ ఆస్తి తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Plot bearing No.49, constructed in residential plots admeasuring 150 Sq.Yrds, out of Sy.No.30/^B, 30/^C, 30/^D, 30/Paiki, 30/Paiki/^A, 30/Paiki/^B, 30/Paiki/^C, 30/Paiki/AD Situated at Kavarampalle shivar, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot No.55, **West:** 20 Feet Road, **North:** Plot No.48, **South:** Plot No.50.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899

NT-311829

WANTED

★హైదరాబాద్‌లో ఆర్థికంగా స్థిరపడడానికి అద్భుత అవకాశం కష్టపడి పనిచేసే వారికి మంచి సంపాదన, ఫ్రీ వసతి + భోజనం కలదు. ఫోన్: 8121748850

NT-340525

WANTED TEACHERS

★RBVRR Reddy Model High School (English Medium), NH-44, Williamkonda, Kothakota (Mdl), Wanaparthy Dist., requires Qualified and Experienced Teachers for all subjects for classes 5th to 10th. Boarding & Lodging provided. Mail your Resume to : rbvrrmhs1995@gmail.com contact No. 7032039346

NT-311989

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

వీకేజీలు, చేతిపంపులకు మరమ్మతులు

- తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు
- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

లింగంపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్ మయాంక్ మిట్టల్

మక్తల్ టౌన్, ఏప్రిల్ 19 : వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలను చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ సూచించారు. శుక్రవారం మక్తల్ తాసీల్దార్ కార్యాలయంలో తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు అవసరమైన చోట చేతిపంపులను మరమ్మతు చేయించాలని పేర్కొన్నారు. తాగునీటి ఎద్దడి లేకుండా ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అంతకుముందు మక్తల్ మండలంలోని లింగంపల్లి, ఉప్పరపల్లి గ్రామాల్లో అదనపు కలెక్టర్ పర్యటించి నీటి సరఫరాపై ఆరా తీశారు. ట్యాంకుల వద్ద పైప్ లైన్లు కేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో తాసీల్దార్ సువర్ణరాజ్, ఎంపీడీవో గోవిందరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి..

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిబ్బంది సహకరించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం మక్తల్ నియోజకవర్గ స్థాయి ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో విధులు నిర్వహించే సిబ్బంది, అధికారులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరముందన్నారు.

ఎన్నికల ఖర్చు పక్కగా లెక్కించాలి

- వ్యయ పరిశీలకుడు వరుణ్ రంగస్వామి

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 19 : పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను పక్కగా లెక్కించాలని భారత ఎన్నికల కమిషన్ నియమించిన వ్యయ పరిశీలకుడు వరుణ్‌రంగస్వామి తెలిపారు. శుక్రవారం జెడ్పీలో జిల్లా నోడల్ అధికారులు, సహాయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీం సభ్యులతో వ్యయ పరిశీలకుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో రాజకీయ పార్టీల అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని ప్రతి ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు అకౌంట్ టీం, వీఎస్టీ, వీవీటీల సభ్యులు నమోదు చేయాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్, వీడియో సర్వేయలెన్స్, అకౌంటింగ్ టీం, ఎంసీఎంసీ బృందాలు జిల్లాలో తమ బాధ్యతను నిర్వహించేలా నోడల్ అధికారులు పర్యవేక్షించాలని, ఎన్నికల వ్యయ లెక్కింపునకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న డబ్బు, మద్యం తదితర వివరాలను ఎఫ్ఎస్‌టీ బృందాలు వ్యయ పరిశీలకులకు వివరించారు.

జిల్లాకు ఎన్నికల వ్యయ పరిశీలకులు

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 19 : నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి జిల్లాకు చేరుకున్నారు. కలెక్టర్ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తదితరులు వరుణ్ రంగస్వామికి స్వాగతం పలికారు. గ్రీవెన్స్ కమిటీలో పట్టుకున్న నగదు వివరాలను జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో జ్యోతి తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఉన్నారు.

పత్తి విత్తనక ంపెనీల్లోత నిఖీలు

భూత్పూర్‌లో హెచ్‌టీ టెస్ట్ చేస్తున్నఅధి కారులు

భూత్పూర్/పాలమూరు, ఏప్రిల్ 19: పత్తి విత్తనాల కంపెనీల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని పత్తి విత్తనాల ప్రాసెసింగ్ యూనిట్లలో శుక్రవారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు వినోద్ మాట్లాడు తూ ప్రభుత్వం బీజీ-3వె రైటీ విత్తనాలను రైతులు ప్రోత్సహించకూడదని ఉద్దేశంతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని మావసన్, వసంత్ అగ్రోటెక్, అద్యా, సాయితేజ ప్రాసెసింగ్ యూనిట్లల్లో తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా హెచ్ టీ (హిర్బిసెంట్ టాలరెంట్)టెస్ట్‌ను చేశారు. ఈ టెస్ట్‌లో నెగిటీవ్ రిపోర్ట్ వచ్చినట్లు మండల ఏవో మురళీధర్ తెలిపారు. ఆయా ప్రాసెసింగ్ యూనిట్లలో స్టాక్ వివరాలను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడీ యశ్వంత్‌రావు, ఏవో శ్యామ్‌యాదవ్, రాజేందర్‌రెడ్డి, రాజేందర్ అగర్వాల్, గోపినాథ్, కృష్ణకిశోర్, నరేందర్, రాంపాల్ పాల్గొన్నారు.

తీలేరులో పడిపోయిన విద్యుత్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్

ఉదయం గాలివానకు రాలిపోయిన మామిడి కాయలు

గాలివాన బీభత్సం

దేవరకద్ర/ మరికల్, ఏప్రిల్ 19: మరికల్ మండలంలోని తీలేరు, పుసల్‌పాడ్, మరికల్ తదితర గ్రామాల్లో గురువారం రాత్రి గాలివాన బీభత్సానికి చెట్లు విరిగి ఇండ్లపై పడిపోగా, పలుచోట్ల మామిడి కాయలు రాలిపోయాయి. మరికొన్నిచోట్ల కరెంటు తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తీలేరులో ప్రశాంత్‌కుమార్‌రెడ్డి మామిడి తోటలో మామిడి కాయలు రాలిపోయాయి. పూసల్‌పాడ్‌లో బసిరెడ్డికి చెందిన ఐదు ఎకరాల బొప్పాయి తోట దెబ్బతినడంతో రూ.10లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. కోతకొచ్చిన పంటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

అకాలవర్షంతో తడిసిన ధాన్యం

దేవరకద్ర మండలంలోని కోయిల్‌సాగర్, చిన్నరాజమూర్, నాగన్నపల్లి, పెద్ద రాజమూర్ తదితర గ్రామాల్లో గురువారం రాత్రి కురిసిన అకాలవర్షానికి అన్నదాతలకు అపారనష్టం వాటిల్లింది. రాత్రి మండలంలో భారీవర్షంతో పాటు ఈదురుగాలులు వీయడంతో కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతుల వరిపంటలు నేలకొరిగాయి. అదేవిధంగా ప్రాజెక్టు ఆయకట్టు కింద కొందరు రైతులు వరిపంటను కోత కోశారు. మరి కొందరు రైతులు పంటలను ఆరబెట్టడంతో రాత్రి అకాలవర్షానికి తడిసింది. ఈదురుగాలులకు పలుగ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కిందపడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచింది.

అధికారులు ఉయదం నుంచి మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. అకాలవర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రీస్కూల్ మేళా

ఊట్కూర్, ఏప్రిల్ 19 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ-1 కేంద్రంలో శుక్రవారం చిన్నారుల కు ప్రీస్కూల్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. నేర్చుకు న్న అంశాలు తల్లిదండ్రుల ముందు చిన్నారులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ అశ్విని, అంగన్‌వాడీ టీచర్ వెంకటేశ్వరమ్మ, ఆయా అంజలమ్మ పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

పాలమూరు, ఏప్రిల్ 19 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్-1 పరీక్ష ఫీజును మే 6వ తే దీలోగా చెల్లించాలని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, రీజినల్ కోఆర్డినేటర్ సత్యనారాయణగౌడ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులకు పేపర్‌కు రూ.150, ప్రాక్టికల్ పరీక్షలు ఉన్న వారికి అదనంగా రూ.150 చెల్లించాలని సూచించారు. ఫీజు చెల్లించిన వారికి మే 26 నుంచి జూన్ 1వ తేదీ వరకు మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు www.broouonline. in లేదా రీజినల్ సెంటర్ 7382929609 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పీయూలో ముగిసిన వికసిత్ భారత్ పోటీలు

పాలమూరు, ఏప్రిల్ 19 : పాలమూరు విశ్వవిద్యాలయంలోని పీజీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్-2047లో భాగంగా వలంటీర్లకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రవీణ మాట్లాడుతూ వలంటీర్లకు వ్యాసరచన, వక్తృత్వ, బృంద చర్చల ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందుతుందన్నారు. ఈనెల 27న విజేతలకు బహుమతులను అందిస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు అర్జున్‌కుమార్, శివకుమార్‌సింగ్, గాలెన్న, రవికుమార్, జ్ఞానేశ్వర్, వలంటీర్లు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకులకు డాక్టరేట్

పాలమూరు, ఏప్రిల్ 19 : ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో ఒక్కరోజే రెండు డాక్టరేట్ అవార్డులు రావడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో తెలుగు విభాగంలో పనిచేస్తున్న లక్ష్మీనరసింహారావుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి కర్ణ రాద్రిమహత్మ్య ప్రబంధ పరిశీలన అనే అంశంపై చంద్రశేఖర్‌రావు పర్యవేక్షణలో పీహెచ్‌డీ పట్టా సాధించారన్నారు. అదేవిధంగా గణిత విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎల్‌టీ రాజేశ్వరి ఓయూలో గణిత విభాగం ప్రొఫెసర్ హరిసింగ్‌నాయక్ పర్యవేక్షణలో నాన్ నెటోనియల్ మాగ్నట్ హైడ్రోడైనమిక్ నానో ప్లూయిడ్ స్లో ఇన్ ఏ పోరస్ మీడియా కన్వేటివ్ ఇన్వెస్టిబిలిటీస్ అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా పొందినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్, అమీనా ముంతాజ్ జహాన్, స్టాఫిక్లబ్ కో ఆర్డినేటర్ పుష్పలత, ట్రెసరర్ కేశర్ధన్, సూరయ్యజబీన్, లావణ్య, సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

జడ్చర్ల కళాశాలలో..

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 19 : జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకుడు బక్షి రవీందర్‌రావుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. జంతుశాస్త్రంలో ఐసీఎంఆర్, ఎన్ఐఎన్ శాస్త్రవేత్త రఘునాథరావు పర్యవేక్షణలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు రిజర్వాయర్లలో తిలాఫియా చేప, మిగతా పెంపక చేపలపై కలిగించే ప్రభావం గురించి ఆయన చేసిన అధ్యయనానికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. 26 ఏండ్లుగా విద్యబోధనలు అందిస్తున్న బక్షి రవీందర్‌రావు వివిధ జర్నల్స్‌లో 10 పరిశోధన వ్యాసాలను ప్రచురించారు. కృష్ణాన దిలో వివిధ చేపల వైవిద్యం గురించి దక్షిణాసియా దేశాల్లో నివసించే చేపల గురించి పలు గ్రంథాలను ముద్రించారు. వివిధ జంతువుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రవీందర్‌రావుకు డాక్టరేట్ రావటంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్న మ్మ, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

పార్కులో మృతిచెందిన యువతి ఆచూకీ లభ్యం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఏప్రిల్ 19 : కేసీఆర్ పార్కులో మృతిచెందిన యువతి ఆచూకీ లభ్యమైనట్లు మహబూబ్‌నగర్ రూరల్ ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా దామర్‌చేడ్ మండలం పర్యతాయిపల్లికి చెందిన దంతవాడ లక్ష్మి (24) బీఈడీ, పీజీ చేసి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ ప్రాంతంలో అద్దె గదిలో ఉంటూ ప్రభుత్వ ఉద్యోగానికి ప్రిపేర్ అవుతుందన్నారు. ఈమెతోపాటు మరో ఇద్దరు యువతులు కలిసి ఉండేవారన్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం 11గంటలకు పార్కుకు వెళ్లి మృతి చెందిందన్నారు. మృతురాలి తల్లిదండ్రులకు విషయాన్ని తెలిపి శవాన్ని అప్పగించారు. కాగా, యువతి ఆత్మహత్యకు పాల్పడిందా లేక ఎవరైనా హత్య చేశారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష్మి (ఫైల్)

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

నారాయణపేట, ఏప్రిల్ 19 : రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం ఓటరు అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సమర్థులైన నాయకులను ఎన్నుకునేందుకు ఓటు వేయాలన్నారు. ఆర్డీవో మధుసూదన్, జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో జ్యోతి మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంలో యువత, మహిళలు ముందుండాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు మద్యం, డబ్బు, ఇతర ప్రలోభాలకు లోనుకాకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఉద్యోగులు, మహిళా సంఘాల ఆర్పీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నఆ ర్డీవోమ ధుసూదన్

ఆర్టీసీ ఆదాయం పెంచాలి

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 19 : పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం లక్షే లక్ష్యం కార్యక్రమాన్ని పతాకాన్ని ఆవిష్కరించి డీఎం లక్ష్మీసుధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 ఉగాది నుంచి 2025 ఉగాది వరకు ప్రతి రోజూ డిపోలో రూ.లక్ష ఆదాయం పెంచడానికి డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ సిబ్బంది, సూపర్‌వైజర్లు కృషి చేయాలన్నారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

నర్వ, ఏప్రిల్ 19 : మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ మండల కార్యకర్తల సన్నాహాక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలి